జనం కోసం.. అక్షర సమరం

# ఇదీ సంగతి

స్పెషల్ ఎడిషన్

Epaper.Edisangathi.com

సంపుటి: 3 - సంచిక: 359 | 22 ఆగస్టు 2025 | శుక్రవారం | 4 పేజీలు



## రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌కు జిల్లా జట్లు

(నిజామాబాద్, ఇదీ సంగతి)

ఈనెల 23 ,24 తేదీలలో అసిఫాబాద్ జిల్లా గోలేటి లో జరిగే 71వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళా మరియు పురుషుల బాల్ బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ కు నిజాంబాద్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తుదిచెట్టును ఎంపిక చేయడం జరిగింది. జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిజామాబాద్ డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్ లో పురుషులకు, జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ మోర్తాడ్ లో మహి ళల క్రీడాకారులకు సన్నత శిబిరాన్ని నిర్వహించి తుది జట్టును ఎంపిక చేయడం జరిగింది. ఎంపికై న క్రీడాకారులు నిజాంబాద్ జిల్లా జట్టుకు ప్రాతి నిథ్యం వహిస్తారు. పురుషుల విభాగంలో ఆనంద్, కార్తీక్, సాయి కుమార్, సాయి శివ, వంశీ, శివ మహేష్, పండరి, వెంకటేష్, సాయినాథ్, హర్షిత్, మహిళలు విభాగంలో పూజిత ,స్ఫూర్తి, హర్షిత ,రితిక ,స్ఫూర్తి, సన్నిధి, వైష్ణవి ,నవీన, శ్రీనిధి, తబ్బుస, ఈ ఎంపిక కార్యక్రమంలో జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్, కామారెడ్డి జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి రాజేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేష్, వ్యాయామ ఉపాధ్యాయులు హరీష్, పాల్గొన్నారు.



## సీడ్ బాల్స్ చల్లిన.. సిర్పూర్ హైస్కూల్ విద్యార్థులు

(నిజామాబాద్ ప్రతినిధి, ఇదీ సంగతి)

రేపటి రోజున చెట్లు విరిసి, పచ్చని వనాలుగా గ్రామ పొలిమేరలు తయారయ్యేలా సీడ్ బాల్స్ ను సిర్పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థుల చేత తయారు చేయించి చల్లడం జరిగిందని పాఠశాల ఉపాధ్యాయులు శ్యామల ,మోహన్ తెలిపారు. మంగళవారం నాడు పాఠశాలలో 8వ తరగతి విద్యార్థుల చేత మట్టిని తెప్పించి దానిలో వేప ,చింత ,సీతాఫల, సపోటా ,జామ ,వేప మొదలైన విత్తనాలను వాటిలో చేర్చినారు. ఆ తయారైన విత్తనాల మట్టి గడ్డలను రెండు రోజులు ఆరనిచ్చి ,శుక్రవారం నాడు సిర్పూర్ గ్రామ పొలిమేరలోని ఖాళీ ప్రదేశాల్లో విద్యార్థులను తీసుకెళ్లి అక్కడ ఈ సీడ్ బాల్స్ ను చల్లేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకున్నారు. ఈ కార్యక్రమం గురించి ఉపాధ్యాయులు శ్యామల, మోహన్ మాట్లాడుతూ పచ్చదనం పెంచడానికి గ్రామ శివారులు హరితవనాలుగా మారడానికి ఈ సీడ్ బాల్స్ ఎంతో ఉపయోగపడుతాయన్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు పచ్చదనం మీద మొక్కల పెంపకం మీద అవగాహన కలిగి భవిష్యత్తులో వారు వనాలు పెంచడానికి చిన్నారి మనసుల్లో కంకణం కట్టుకునేలా ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. సీడ్ బాల్స్ చల్లడం వంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు వి. సత్యనారాయణ అభినందించారు.

## ఎమ్మెల్యేను కలిసిన అంకాపూర్ వీడీసీ

(నిజామాబాద్, ఇదీ సంగతి)

నూతనంగా ఎన్నికైన అంకాపూర్ వీడీసీ కమిటీ సభ్యులు శుక్రవారం ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసి గ్రామంలోని సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాల్సిందిగా ఆయన కోరారు. అలాగే గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా అండగా ఉంటాను హామీ ఇచ్చారు.

